## కాలమ్ దాటని కథ

### ప్రొద్దున్నే కేసు

బీబీజాన్



బ్యూటీ కంటెస్ట్‌కు ఢిల్లీ నుంచి జంట నగరాలకు వచ్చిన ఓ అందాల సుందరి తెల్లవారుఝామున లేచి రన్నింగ్‌కు బయలుదేరింది- ఎక్సర్‌సైజు కోసం!

కాస్త దూరం ఆమె అలా వెళ్ళేసరికి. ఆమెకంటే ముందు పరుగెత్తుతూ మరో ఇద్దరు యువతులు కనిపించారు.

పరుగెత్తుతూ పరుగెత్తుతూ వుండగానే మాటలు కలిశాయి!

"అయితే మీరూ బ్యూటీ కంటెస్ట్‌కి వచ్చినవాళ్ళేనన్నమాట!" అంది ఓ బ్యూటీ క్వీన్, తనను పరిచయం చేసుకుంటూ.

"ఔను! లాస్ట్ యియర్ మిస్ ఇండియా బ్యూటీ కంటెస్ట్ కాస్తలో పోయింది! నా పేరు రీటా కపాడియా!" అంది రెండో అమ్మాయి.

"నాది మిస్ ఏషియా తప్పిపోయిన కేసు. సరేలెండి! అది చిన్న నదిలా ఉంది! హుస్సేన్‌సాగర్ అంటే అదేనా?" అంది మూడో బ్యూటీ

"ఔను! అదే అయ్యుండాలి. ఈ ప్రాంతం నాకూ కొత్త. స్విమ్మింగ్‌కు దిగుదామా?" అంది మొదటి బ్యూటీ. నిముషాల్లో ముగ్గురూ వలువలు వలచి చిన్న బ్రాసరీ చిన్న అండర్‌వేర్‌తో నీళ్ళలోకి దూకారు.

ఓ అరగంట ముగ్గురూ జలకాలాడి పైకి వచ్చి చూస్తే విడచిన వలువలు ఎక్కడా కనిపించలేదు.

ఇంతలో అటు వెళుతున్న ఓ పోలీసుకు జరిగింది బాధగా చెప్పగానే. అతను అటు వెళుతున్న ఓ ఆటోను ఆపి ముగ్గురినీ ఎక్కించి "పదండి స్టేషన్‌కు! ఇక్కడ ఈదడం నేరమని తెలియదా?" అన్నాడు తనూ ఆటో ఎక్కి కూర్చొని. మంచికేసు ప్రొద్దున్నే దొరికినందుకు సంతోషిస్తూ. ○

"అదంతా బాగానే వుంది." గాయత్రి కూడా; నీరసంగా అయినానవ్వింది. "ఆవిడ అరవంలో ఏదో ముఖ్యమైన మాటలే చెప్పినట్టుంది. నా జబ్బు గురించి—?"

"అవును; ముఖ్యమైన మాటలే చెప్పింది."

"నేను వింటే హడిలిపోతానా?"

"అబ్బే. అదేం లేదు" రంగారావు కొంచెం కంగారుపడ్డాడు. వెంటనే నిభాయించుకుని; "కాళిదాసు కవిత్వానికి నా పైత్యం జతచేసి చెబుతాను; వినండి. ఎండోమెట్రియోసిస్ అట—మీ జబ్బు పేరు. అది గర్భకోశానికి సంబంధించిన మొండివ్యాధి. పద్ధతీపాడూ లేకండా పిరియడ్స్ కావటం; ఎప్పటికప్పుడు బాగా నెప్పిగా వుండటం; పిరియడ్స్‌లో డిశ్చార్జి ఎక్కువెక్కువగా కావటం: అట్లా అని తెలియటం వల్ల ఆందోళన కలిగి అందు మూలంగా చిరాకు, విసుగూ కలగటం—యివన్నీ ఆ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఈ వ్యాధి వచ్చిన స్త్రీలకు పురుష సంపర్కంవల్ల బాధవుండదు. ఒక్కొక్కప్పుడు మామూలుగా సంసారం చేసే స్త్రీలకుండే దానికన్నా హెచ్చుగా కోరిక కూడా వుంటుంది. కోరిక ఒక వంక, బాధ కలుగుతుందేమో అని భయం ఒకవంక లాగుతూ వుంటాన్ని తృప్తి సమకూరక పోవటంవల్ల చిరాకు; ఆ కారణంగా లాస్ ఆఫ్ లిబిడో-అంటే తృష్ణ హరించిపోవటం- ఇవన్నీ ఈ వ్యాధి స్థితిగతులు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికి ముప్పు వాటిల్లవచ్చు. అందుకని దీనికి గర్భకోశం తీసేయటమే చికిత్స అన్నదావిడ!" అన్నాడు.

"ఆవిడ ఇంత వివరంగా చెప్పినట్టు లేదే?"

"చెప్పానుగా. కాళిదాసు కవిత్వానికి నా పైత్యం జతచేసి చెప్తానని—?"

"కవిత్వంకంటె పైత్యమే ఎక్కువగా ఉన్నట్టుంది; కదూ?" అని సన్నగా నవ్వింది గాయత్రి.

"మీరు జోక్ చేసినాసరే; నేను మిమ్మల్ని కనిపెట్టుకునివున్నాను గనుకా—ఆవిడ చెప్పింది దాన్ని నాకున్న జ్ఞానంతో అర్థం చేసుకున్నాను గనుకా— ఇంత వివరంగా చెప్పగలిగానని అనుకొంటున్నాను. గర్భకోశం తొలగించడం అపరేషనువల్ల సాధ్యమౌతుంది. అందువల్ల ప్రాణాపాయం తప్పించుకోవచ్చు. అది కూడా ఎంత త్వరగా జరిగితే అంత మంచిది- అని కూడా ఆవిడ చెప్పింది దానికి మీతో వివరంగా మాట్లాడమని నాకు చెప్పడం మీరు విన్నారు."

"ప్రాణం పోగొట్టుకోవాలని ఎవరికి మాత్రం వుంటుంది? అపరేషను తప్పదంటే చేయించుకోవల్సిందే కదా."

"అక్కడే; ఆవిడ తప్పించుకుంది.— అపరేషను వల్ల కొన్ని హక్కులు పోతాయని మాత్రం మీకు చెప్పింది. మిగతాది నన్ను చెప్పమంది."

గాయత్రి కళ్ళు మూసుకుంది; ఆలోచించుకోడానికన్నట్టు.

రంగారావు కూడా కొద్దిసేపు మాట్లాడలేదు

గాయత్రి కళ్ళు తెరిచిన తరవాత కూడా రంగారావువైపు చూడకండా. "హక్కులు పోతాయన్నాదావిడ. ఏమిటా హక్కులు? మీకు చెప్పిందా? ....అంహఁ. చెప్పక పోయినా మీకు తెలుసా?"

"ఆవిడ చెప్పనూ చెప్పింది; నాకు తెలియనూ తెలుసు. ఆ అపరేషన్ జరిగితే మీరు బిడ్డల్ని కనే హక్కును శాశ్వతంగా పోగొట్టుకుంటారు. ఈ మాత్రం తెలియదా మీకు?"

"సరే. మీ ఉద్దేశం యేమిటి; చెప్పండి!"

"వ్యక్తిగతంగా నా యిన్టరెస్టుమీరే,మీరే! ఆఫ్‌కోర్స్. పిల్లలు లేకపోవడమనేది పెద్ద లోటే. ఇప్పటికైతే మనం యిద్దరం గట్టిగానే వున్నాం. కొన్నాళ్ళుపోతే ఒక వంటమనిషినో యెవర్నో పెట్టుకుని గడుపుతాం. ఆ తరవాత యెప్పుడో వయోవృద్ధులమైతే, ఆ కిరాయి మనుషులనుంచి మనకు రావలసినంత ఆత్మీయత రాక ఇబ్బంది కావచ్చు. అయితే అవన్నీ ఇప్పుడు మీ ఆరోగ్య సమస్యతో పోల్చిచూస్తే చాలా చిన్న యిబ్బందులు!"

"కనక?"

"కనక యేముంది? మీకు ప్రాణాపాయం కలక్కుండా వుండేందుకు ప్రస్తుతం అపరేషన్ చేసేమందామనే నాకు అనిపిస్తుంది. మనం గటిగా పట్టుపడితే ఈవిడే అపరేషన్ కాస్తా చేసేస్తుంది. అదీ. తను మద్రాసు వెళ్ళి పోయేలోగానే చేసేటట్టు మనం కుదుర్చుకోవచ్చు. ఇహపోతే—"

"చెప్పండి!"

"పిల్లల గొడవ: ఇప్పుడా పాయింటు అంత ముఖ్యం కాదనీ మనం యిదమిత్థంగా చేద్దామని చర్చించుకోనక్కర్లేదని అనిపించొచ్చు. కాని దేనికన్నా ఒక ప్లాన్లో వెళ్ళటం మంచిది........ మీకూ నాకూ కలిపి సుమారుగా పదిలక్షల ఆస్తి వుంటుంది; అదేదో సామెత చెప్పినట్టు—"అని నవ్వాడు రంగారావు.

గాయత్రి కూడా నవ్వింది. "దీంట్లో సామెత యేమిటుంది?"

"వెనకటికి వొకామె అన్నదట: నేనూ మావారూ కల్సి వెయ్యొన్నొక్క ఉపవాసాలు చేశామని—అదేంటంటే—ఈవిడ చేసిన ఉపవాసం ఒక్కటే; ఆయన్ను వెయ్యిసార్లు